తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
3 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 91
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# వరదలతో రూ.5,430 కోట్లు నష్టం

- ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు విపరీతంగా నష్టం
- వరద బాధితులకు తమ ప్రభుత్వం అండ
- రైతులకు ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం
- తక్షణ విపత్తు సాయం కోసం కేంద్రాన్ని అర్థించాం
- విపక్ష బిఆర్ఎస్ బురద రాజకీయాలు చేయడం సరికాదు
- కెటిఆర్ ట్విట్టర్ విమర్శలు సరికాదు
- ఖమ్మంలో పర్యటించి పరిస్థితిని సమిక్షించిన సీఎం రేవంత్





**తరంగాలు-ఖమ్మం,**
వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో



## హైడ్రా కూల్చివేతలకు తాత్కాలిక బ్రేక్


### వర్షాల కారణంగా పనులు నిలిపివేత

**తరంగాలు-హైదరాబాద్,**
చెరువులు, నాలాలు కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను హైడ్రా కూల్చివేయడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. అయితే ప్రస్తుతం కూల్చివేతలకు హైడ్రా కాస్త బ్రేక్ ఇచ్చింది. భారీ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో మాన్సూన్ సహాయక చర్యల్లో హైడ్రా బృందాలు బిజీ ఉన్నాయి. అలాగే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కూడా బిజీగా ఉన్నారు. వర్షం ఉన్న సమయంలో వాటర్ లాగిన్ పాయింట్స్, లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఆ ప్రాంతాలు నీట మునిగేందుకు -మిగతా 2 లో



## వరద ప్రాంతాల్లో పర్యటించండి

- వరదలను జాతీయవిపత్తుగా గుర్తించండి
- ప్రధానికి సిఎం రేవంత్ లేఖ
- వరదలపై అధికారులు, మంత్రులతో సమిక్ష
- చనిపోయిన కుటుంబాలకు సాయం 5లక్షలకు పెంపు
- పశువులకు సాయం 30 నుంచి 50వేలకు పెంపు
- మేకలు గొర్రెల సాయం 3 నుంచి 5వేలకు పెంచుతూ నిర్ణయం
- పంటనష్టపోయిన ఎకరాకు పదివేల ఆర్థిక సాయం
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు రూ.5 కోట్లు
- భవిష్యత్ అవసరాల కోసం తెలంగాణ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ ఏర్పాటు



**తరంగాలు-హైదరాబాద్,**
తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు -మిగతా 2 లో



## హైకోర్టులో స్మితా సబర్వాల్‌కు ఊరట

### పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్,** సివిల్ సర్వీసెస్ అయినఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్లకు వికలాంగుల కోటా అవసరమా అంటూ ఐఏఎస్ స్మితా సబర్వాల్ చేసిన కామెంట్స్ పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. వికలాంగులపై స్మితా సబర్వాల్ చేసిన ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అయ్యాయి. అత్యున్నత పదవిలో ఉండి స్మితా సబర్వాల్ ఇలా వ్యాఖ్యానించడం సరికాదంటూ పలువురు రాజకీయ నేతలు, మేధావులు సైతం ఆమె -మిగతా 2 లో



## నేడు పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

**తరంగాలు-హైదరాబాద్,**
రాష్ట్రంలోని దాదాపు 11 జిల్లాల్లో మంగళవారం భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించిందని, ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రానున్న 24గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలున్నాయన్నారు. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో -మిగతా 2 లో



## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన ప్రధాని

### పార్టీ ప్రధాన కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభం

**న్యూఢిల్లీ,**
భారతీయ జనతా పార్టీ జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమం 'సంఘటన్ పర్వ, సదస్యత అభియాన్ 2024'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, -మిగతా 2 లో

## విజయవాడ వరద ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన



- బాధితులకు ధైర్య వచనాలు
- సహాయక చర్యలు ముమ్మరం
- అధికారులతో టెలికాన్ఫరెన్ ద్వారా సూచనలు



**తరంగాలు-అమరావతి,**
విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన ముగిసింది. సోమవారం ఉదయం నుంచి ముంపు ప్రాంతాల్లో సుమారు నాలుగు గంటల పాటు నిర్విరామంగా సీఎం పర్యటించారు. యనమలకుదురు, పటమట, -మిగతా 2 లో

## ప్రజలను ఆదుకోవడంలో శ్రద్ధపెట్టండి



### ప్రభుత్వానికి హరీష్ రావు వినతి

**హైదరాబాద్,**
ప్రజలు కష్టాల్లో ఉన్నారని, సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని వాపోయారు. ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు, కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడంపై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# హైడ్రా కూల్చివేతలకు తాత్కాలిక బ్రేక్

(మొదటి తరువాయి)

గల కారణాలపై ఆరా తీస్తున్నారు. చెరువుల పక్కన నిర్మించిన కాలనీల్లో పర్యటిస్తున్నారు. నీరు ఉన్నప్పుడే ఆ ప్రాంతాలను సందర్శించి మార్క్ చేసుకుంటున్నారు. తర్వాత నోటీసులు అందజేసే అవకాశం ఉంది. అలాగే ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టిన వారికి ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు నోటీసులు అందజేస్తున్నారు. నోటీసులు తీసుకున్న వారు వారం రోజుల్లో ఇళ్లు ఖాళీ చేయాలని అందులో స్పష్టం చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో ఇప్పటికే 200కు పైగా అక్రమ నిర్మాణాలు కూల్చివేసినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి చెందిన ఇల్లు, ఆఫీసుకు కూడా హైడ్రా అధికారులు నోటీసులు అందజేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత కూల్చివేతల పనిలో హైడ్రా బిజీగా ఉండనుంది.

# వరదలతో రూ.5,430 కోట్లు నష్టం

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగిందని అన్నారు. ఇంతటి విపత్తు గతంలో ఎప్పుడూ జరగలేదని, ఖమ్మం విపరీతంగా నష్టపోయిందని అన్నారు. ప్రజల ఆస్తులతో పాటు, ప్రభుత్వ ఆస్తులను విపరతీంగా నష్టపోయామని అన్నారు. ఈ విపత్తును జాతీయ విప్తతుగా ప్రకటించాలని అన్నారు. విపత్త నిధి నుంచి సాయం అందించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. ఇకపోతే విపక్షనాయులు బురద రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ప్రజల దగ్గరకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరామని సిఎం తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.



ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్తారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు. కేటీఆర్ అమెరికాలో ఉండి.. ఇక్కడ మంత్రులు పట్టించుకోలేదని కేటీఆర్ ఎలా చెబుతారు? ప్రజలకు కష్టం వచ్చినా కేసీఆర్ స్పందించరు.. పలకరించరు. భారాస నేతల వైఖరి వల్ల ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారు. వెంకయ్యానాయుడు ముందుకొచ్చి నైతిక మద్దతు ఇచ్చారు. విపత్తుల వేళ భారాస నేతలు ప్రజలకు చిల్లిగవ్వ ఇవ్వరు. వరద సమయంలో బురద రాజకీయాలు చేయడం సరికాదని మండిపడ్డారు. తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోతగా వానలు పడుతుండటంతో ఖమ్మం జిల్లాలోని మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షం ధాటికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి బాధితులను పరామర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాలను రేవంత్ పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. సాగర్ ఎడమ కాల్వకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. కరుణగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో..వరద బాధితులను పరామర్శించారు. రాజీవ్ గృహకల్పలో వరద బాధితులకు రేవంత్ పరామర్శించారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జిని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జి దగ్గర చిక్కుకున్న 9 మంది..బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో వరదలపై సమీక్షించారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వరద ప్రజల బతుకుల్లో విషాదం నింపిందని చెప్పారు. ప్రజా కష్టాలు తీర్చేందుకు మంత్రులు, అధికారులు..నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి పొంగులేటి నిరంతర సమీక్ష చేస్తున్నారని చెప్పారు. వరదను నియంత్రించేందుకు ఖమ్మంలో రీటైనింగ్..వాల్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వివరించారు.

# హైకోర్టులో స్మితా సబర్వాల్‌కు ఊరట

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలను తప్పుబట్టారు. చివరకు స్మితా చేసిన వ్యాఖ్యలు తెలంగాణకు హైకోర్టు వరకు చేరాయి. వికలాంగులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్?పై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. స్మితా సబర్వాల్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని హైకోర్టు తోసిపుచ్చింది. హైకోర్టు పిటిషన్?ను కొట్టివేయడంతో దివ్యాంగులపై కాంట్రవర్సీ కామెంట్స్ ఇష్యూలో స్మితాకు భారీ ఊరట దక్కింది.

# బీజేపీ సభ్యత్వ నమోదు
## ప్రారంభించిన ప్రధాని

(మొదటి తరువాయి)

ఇతర అగ్రనేతలు పాల్గొన్నారు. బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ మాత్రమే కాకుండా అత్యంత ప్రజాస్వామిక పార్టీ అని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. ఏ పార్టీ కూడా బీజేపీలా ఇంత పారదర్శకంగా, నిజాయితీతో సభ్యత్వ నమోదు చేసింది లేదన్నారు. జాతీయ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన పార్టీ కార్యకర్తలను జేపీ నడ్డా స్వాగతించారు. దేశ ప్రధాన సేవకుడిగా మోదీ బిజీ షెడ్యూల్‌లో కూడా ఇక్కడకు విచ్చేశారని అన్నారు. ఆయన మనందరికీ స్ఫూర్తి, రోల్ మోడల్ అని ప్రశంసించారు. సంఘటన్ పర్వ్ ఎప్పుడు జరిగినా, ఎన్నడు అవసరమున్నా తన బిజీ సమయంలో కూడా ఆయన కొంత సమయం వెచ్చిస్తుంటారని చెప్పారు. అమిత్‌షా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కూడా సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రాధాన్యతనిచ్చే వారని గుర్తుచేశారు. సెప్టెంబర్ 2న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతోందని, 88 00 00 2024కు మిస్డ్ ఫోన్ కాల్‌తో సభ్యులు కావచ్చని బీజేపీ ఒక ట్వీట్‌లో తెలిపింది. పార్టీ సీనియర్ నేత అమిత్‌షా సైతం సోమవారం ఉదయం ఒక ట్వీట్‌లో బీజేపీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ఈ రోజు ఎంతో కీలకమైన, శుభదినమని తెలిపారు. ప్రపంచంలోనే అతి పెద్ద, శక్తవంతమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోదీ, జేపీ నడ్డా ప్రారంభిస్తున్నారని తెలిపారు. బీజేపీ శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తలు, దేశవాసులంతా తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పార్టీని సరికొత్త శిఖరాలకు (సభ్యత్వ నమోదును) తీసుకువెళ్లాలని కోరారు.

# వరదప్రాంతాల్లో పర్యటించండి

(మొదటి తరువాయి)

చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కోదాడలో ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో సీఎం పర్యటించనున్నారు. తెలంగాణలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచుతూ కీలక ప్రకటన చేశారు. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో వర్షాలపై సమావేశం నిర్వహించారు. చనిపోయిన పాడి గేదెలు ఒక్కో దానికి ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 30 వేల నుంచి రూ. 50 వేలకు పెంచాలని, మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి ఇచ్చే రూ. 3 వేల సాయం రూ.5 వేలకు పెంచాలని సీఎం ఆదేశించారు. తక్షణం బాధిత కుటుంబాలకు అందించాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు. కంటింజెన్సీ ఫండ్ కింద ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూంలు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, నిత్యావసర వస్తువుల పంపిణీ,, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి తక్షణ సాయం కోరేందుకు నివేదికను



సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో జరిగిన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలతో పాటు స్వయంగా ప్రధాన మంత్రి ఈ విపత్తును పరిశీలించేందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కునేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలిపారు.

# ప్రజలను ఆదుకోవడంలో శ్రద్ధపెట్టండి

(మొదటి తరువాయి)

ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని.. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునర్దరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆహారం, నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అసలే రాష్ట్రం విష జ్వరాలతో విలువిలలాడు తోందన్నారు. వరదల వల్ల మరింత విజృంబిచే ప్రమాదం ఉందని చెప్పారు. అన్ని శాఖలు అప్రమత్తం కావాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని.. ఎకరానికి పరూ. 10 వేల నష్టపరిహారం చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# విజయవాడ వరద ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన

(మొదటి తరువాయి)

రామలింగేశ్వర నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు ప్రాంతాలు, ఎగువ ప్రాంతాల్లోనూ పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో.. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్నిచోట్ల మోకాలి లోతు నీటిలోనూ నడుచుకుంటూ వెళ్లారు. బురదలో కాలినడకనే తన పర్యటనను కొనసాగించారు. మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరుకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఆదుకుంటుందని.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రజలను కాపాడే విషయంలో ప్రయత్నాలు ఎక్కడా ఆగకూడదని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై సోమవారం ఉదయం విజయవాడ కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఒక్క రాత్రి ధైర్యంగా ఉండాలని ముంపు ప్రాంతాల ప్రజలకు హామీ ఇచ్చానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ హామీ నిలబెట్టుకునే దిశగా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఎంతమందిని రక్షించగలిగామన్నదే మన లక్ష్యం కావాలన్నారు. బోట్లు కూడా కొట్టుకుపోయే సవాళ్లు మన ముందున్నాయన్నారు. బోట్లలో వచ్చిన వారిని తరలించేందుకు బస్సులు సిద్ధంగా ఉంచాలన్నారు.. అవసరమైతే వృద్ధులు, రోగులు ఇబ్బంది పడకుండా హోటళ్లలోనే ఉంచాలని ఆదేశించారు. బాధితుల కోసం కల్యాణ మండపాలు, ఇతర కేంద్రాలు సిద్ధం చేయాలన్నారు. మొత్తం 47 కేంద్రాలు గుర్తించామని సీఎంకు అధికారులు వివరించారు. ఉదయం 8 గంటల కల్లా ఎంత మందికి ఆహారం అందించారని సీఎం ఆరా తీశారు. సుమారు లక్షన్నర మంది వరకు ఆహార పంపిణీ జరిగిందని అధికారులు తెలిపారు. విపత్తు సమయంలో వరద బాధితులు తీసుకునే తాగునీరు ఎంతో ముఖ్యమని చంద్రబాబు చెప్పారు. అందుబాటులో ఉన్న మినరల్ వాటర్ వారి కోసమే కేటాయించాలని అన్నారు. కృష్ణానది కరకట్టపై వెంకటపాలెం వద్ద గండి పడే పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. గండిని పూడ్చగలిగామని సీఎంకు అధికారులు వివరించారు. రాజధాని రైతులు స్వచ్ఛందంగా చూపిన చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. కరకట్ట వెంట గండి పడే ప్రాంతాల గుర్తింపునకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు. తనతో సహా అధికారులంతా బృందంగా ఏర్పడాలని స్పష్టం చేశారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. జోరు వర్షంలో బోటు ఎక్కి సింగ్ నగర్ లోపలికి వెళ్లారు. దాదాపు వంతెనకు ఆనుకుని ప్రవహిస్తున్న వరద నీటిని సీఎం పరిశీలించారు. బాధితులకు ఉదయమే ఆహారం అందిందా? లేదా? అని చంద్రబాబు ఆరా తీశారు. ఆహారం, రక్షిత మంచి నీరు అందాయని బాధితులు ఆయనకు తెలిపారు. విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఉదయం అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎం.. ఆ తర్వాత సింగ్‌నగర్ ప్రాంతానికి వెళ్లారు. బోటులో వెళ్లి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టరేట్‌కు వచ్చి మరోమారు సమీక్ష నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఆ తర్వాత మరోసారి కృష్ణలంక, జక్కంపూడి తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించారు.

# నేడు పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

(మొదటి తరువాయి)

సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరద పరిస్థితులు, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, ÷ర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఈ టెలీకాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించి.. ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికు గత నాలుగైదు రోజులుగా వానలుపడుతున్నాయని, రానున్న భారీ వర్షాలతో పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. పోలీస్, తదితరశాఖలతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్లు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్ జిల్లాకు 31 సభ్యులు, నాలుగు బొట్లు ఉన్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి 20వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని.. నీటి పరిమాణం ఎక్కువైతే పరీవాహక ప్రాంతాల్లో ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని సూచించారు. మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుంచి వచ్చే వరద గురించి తెలుసుకొని జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. కల్వర్టులు, వాగుల వద్ద సంబంధితశాఖల అధికారులతో జాయింట్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని ఆదేశించారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
జోరు వానని సైతం లెక్క చేయకుండా యాదగిరి గుట్ట 'గిరి' ప్రదక్షణ చేసి జనసైనికులు మొక్కులు చెల్లించుకున్నారు.జనసేనాని ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగాజనసేనా నాయకులు, జనసైనికులు పవన్ యాద'గిరి' ప్రదక్షణకు శ్రీకారం చుట్టారు. కళ్యాణ్ జన్మదినం అంటే కులమతాలకు అతీతంగా పూజలు నిర్వహిస్తుంటారు. అన్నదానాలు, రక్తదానాలు మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు అభిమానులు. వరంగల్ కి చెందిన జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రతిసారి ఇందుకు భిన్నంగా చేస్తుంటారు .ఓసారి స్వాతంత్రం కోసం పోరాడిన సమరయోధులకు వారి కుటుంబీకులను సన్మానించారు. మరో మారు దేశం సరిహద్దు రక్షకులైన ఆర్మీ జవాన్లను వారి కుటుంబీకులను సత్కరించారు. మరో మారు పేదవారికి, ద్విచక్ర వాహనం నడిపే రైతులకి శిరస్రావం పంపిణీ చేశారు. రక్తదానము, అన్నదానము వరద బాధితులకు కోవిడ్ సమయంలో మేడారం జాతరలో అందులకు అవిటి వారికి అనాధలకు వృద్ధాశ్రమాలలో దావాఖానాలలో ఇలా ఎన్నో అవసరాల తీర్చుతూ సామాజిక కార్యక్రమాలు చేస్తుంటారు. వరంగల్ జనసైనికులు అందరికంటే ముందుంటారు అందరికీ ఆదర్శంగా ఉంటుంటారు. అలాంటిదే ఈ 'గిరి'ప్రదక్షణ కూడా. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు గోళ్ళ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సోమవారం యాదగిరి ప్రదక్షిణను ఓసిటీ వరంగల్ నుండి జెండా ఊపి ప్రారంభమైంది .బస్సు, కార్లతో ఓ సిటీ వరంగల్ నుండి వందలాదిగా బయలుదేరిన వీరికి యాదగిరి గుట్టలో జి ఎం ఆర్ బృందావన్ డైరెక్టర్ పూర్ణచందర్ రావు, భువనగిరి జిల్లా జనసేన నాయకులు మామిడాల రమేష్, యాదగిరి గుట్ట జనసేన నాయకులు నరేష్, జనసైనికులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా గోళ్ళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జోరు వానను సైతం లెక్క చేయక తమ నాయకుడి కోసం వచ్చాం అన్నారు. తమ సంకల్పం గట్టిది అయితే ఏదయినా సాధించవచ్చు అని నిరూపించామన్నారు.మా సంకల్ప బలం ముందు వర్షం కూడా వెనక్కి తగ్గింది శ్రీ లక్ష్మీ నరింహస్వామి ఆశీస్సులతో అంతా సవ్యంగా జరిగింది.శ్రీ లక్ష్మీ నరసంహస్వామి కి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నమని అన్నారు. అలాగే యాదగిరి గుట్టలో సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టి దశాబ్ద కాలం దాటిన పదవి వ్యామోహం లేకుండా డబ్బు కాంక్ష లేకుండా ఎన్నో అవమానాలను భరిస్తూ కూడా చాలా చోట్ల తన స్థాయిని తగ్గించుకొని నిలబడి పోరాడి గెలిచాడు అని గుర్తు చేశారు. ఆంధ్రాలో 100శాతం స్ట్రైక్ రేట్ సాధించి దేశంలోనే 100శాతం స్ట్రైక్ రేట్ సాధించిన మొట్టమొదటి ఘనత దక్కించుకున్న పవన్ కళ్యాణ్ అన్నారు.ఇలాగే మునుముందు కూడా తన విజయం పరంపర కొనసాగాలని కోరుకున్నామన్నారు. మేము 100 కి పైగా జనసైనికులం గిరి ప్రదక్షణ శ్రీకారం చుట్టినామని తెలియజేసారు. రానున్న రోజులలో పవన్ కళ్యాణ్ కూడా యాదగిరి గుట్ట సందర్శిస్తారని అందరిలాగే తాము ఆశిస్తున్నాము అని ఆశాభావం వ్యక్తం చేశారు.వరంగల్ జిల్లా జనసేన నాయకుడు గడ్డం రాకేష్ మాట్లాడుతూఈ గిరి ప్రదక్షిణ ముఖ్య ఉద్దేశం తెలంగాణలో జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదగాలనీ,పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలనీ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి.పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకొని యువత పెద్ద యెత్తున రాజకీయాల్లోకి రావాలని అన్నారు. జి ఎం ర్ బృందావన్ డైరక్టర్ పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ తనకు కూడా పవన్ కళ్యాణ్ అంటే ఎంతో ఇష్టమని ,ఆదర్శం అని జనసేన పార్టీ బలోపేతానికి తానుకూడా తనవంతుగా ఎల్లవేళలా సహాయసహాకారాలు అందించడానికి సిద్ధం అన్నారు. భువనగిరి జిల్లా నాయకులు మామిడాల రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తమ ఆరాధ్య నాయకుడు అని, ఆయన స్ఫూర్తితోనే రాజకీయాలలోకి వచ్చానన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వరంగల్ నేతలు అబిలాష్, సురేష్, దయాకర్, శివాజీ,రేవంత్, హరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా ఘననివాళ్లు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళిలు అర్పించించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ , ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత అని కొనియాడారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీరనిది అని అన్నారు.వారి ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,18 వార్డ్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,సీహెచ్ జీతయ్య ముదిరాజ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, నవీన్, రాజి రెడ్డి, విక్రమ్, గణేష్, గఫ్ఫార్, అజయ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అన్నారం షరీఫ్ దర్గాలో ప్రార్థనలు

**-జిట్టా అభిమానులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన మహమ్మద్ అబ్దుల్ రావుఫ్.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన జిట్ట బాలకృష్ణారెడ్డి అభిమాని మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లాలోని తొర్రూరు దగ్గరలో ఉన్న అన్నారం షరీఫ్ దర్గాలో 20 మంది జిట్టా అభిమానులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రార్థనలు నిర్వహించి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి అమ్మ కీ.శే జిట్టా రాధమ్మ పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు కానీ సోమవారం ఆయన సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందడం చాలా బాధాకరమని బాలకృష్ణారెడ్డి అభిమానులుగా ఎంతో భావోద్వేగానికి లోనవుతున్నామని అన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థన(ఫాతేహా)చేశామనితెలిపారు,అనంతరం భక్తులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం127 డివిజన్ రంగ రెడ్డి నగర్ లోని ఇందిరానగర్ కి చెందిన నాగరాజు గత కొన్నిరోజులుగా తలకు గాయం అయి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ.2,50,000/- (రెండు యాభై వేల రూపాయలు) ఎల్ఓసీ పత్రాలను నాగరాజు కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, 130 డివిజన్ ఎస్ శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, కరణ్, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, సోమయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**తరంగాలు /అడవిదేవులపల్లి:**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణ వద్ద సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో 20 మంది జనసైనికులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కేకు కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పులిహోర,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులకు,మెగా అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే జానీ పాషా, కనకయ్య, భార్గవ్,అనిల్,లింగేష్ యాదవ్ ఎస్.కె మాసూద్ పాషా,ఈ నాగి,కే మహేష్,కే జాన్,వలి రాజు,పరమేష్,పాశం చందరావు,బి సేవ్య,మనీ,శ్రీనివాస్,భిక్ష తదితరులు పాల్గొన్నారు.

## సూరత్ లో సోమేశ్వర సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**పాలకుర్తి / తరంగాలు**
సోమేశ్వర టెక్స్టైల్ అండ్ మ్యానుఫ్యాక్చరర్ వీవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సూరత్ లో తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ వనం శాంతి కుమార్ కి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. దీనికి ఆయన స్పందిస్తూ మీ సంఘ సభ్యులకు నా నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా వాటిని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గోరంట్ల కుమార్, ప్రధాన కార్యదర్శి వన్నాల ప్రకాష్, కోశాధికారి జిగిజర్ల రమేష్, ఉపాధ్యక్షులు కైరం కొండ సత్యనారాయణ, సామల శ్రీనివాస్, కుసుమ అశోక్, కోట అంబదాస్, వెంగల్దాసు రవి, బొప్పరాతి రమేష్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు

**-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ వద్ద దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కీర్తి అమరమైనది అని, వారి పరిపాలనలో పేదలు, రైతులు, కార్మికులు అందరికీ అందించిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వైయస్ చేసిన సేవలు గొప్పవి, కాంగ్రెస్ పార్టీకి మరియు తెలుగు ప్రజలకు ఆయన మరణం తీరని లోటు. ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పలు ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు చేసిన సేవలు, ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, ముఖ్యంగా 108 అంబులెన్స్ సేవలు ప్రస్తుత రాజకీయ నేతలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ తరపున, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.



## దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి**





**తరంగాలు/తొర్రూరు**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కొనియాడారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈసందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యషస్విని రెడ్డి,మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అన్ని రకాలుగా అవకాశాలు ఇచ్చారని చెప్పారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంలో మనందరం పయనించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు,మహిళ అధ్యక్షురాలు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, మహిళ నాయకురాలు , సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న.. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు విజయ గార్డెన్స్ లో సోమవారం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గంలో క్రైస్తవ సోదరులు ఐకమత్యంతో ఉంటే, వారు ఒక బలమైన సంఘంగా ఎదుగుతారని ఆయన చెప్పారు. తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు ఇల్లు కూలిన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**-ఆ కుటుంబాని1కి పునరావాసం కల్పించి, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి**
**-సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్**





**తరంగాలు/తొర్రూరు**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలి నిరాశ్రయులైన పేద కుటుంబానికి పునరావాసం కల్పించి, ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తొర్రూరు మున్సిపాలిటీలోని 4వ వార్డులో సిపిఎం పార్టీ బృందం సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు రాజీవ్ నగర్లో నివాసం ఉంటున్న ట్రాక్టర్ డ్రైవర్ మారుపల్లి శ్రీనివాస్ ఇల్లు గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గోడలు పగిలి శిధిలావస్థలో ఉన్న ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇల్లు శిధిలావస్థలో ఉండి నిలువ నీడ లేక 80 సంవత్సరాల తల్లి, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి తీవ్ర ఇబ్బందులు పడుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్న శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వ అధికారులు మరియు ఎమ్మెల్యే సందర్శించి వారికి తక్షణమే పునరావాసం కల్పించడంతో పాటు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ అకాల వర్షాలకు తొర్రూరు మండలంలో ఉన్నటువంటి అనేక గ్రామాల్లో పాత ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని వాటిని కూడా అధికారులు సందర్శించి సర్వే నిర్వహించాలని కోరారు. ఆకాల వర్షాలకు చాలా గ్రామాలలో వాగులు, వంకలు తెగి పంట నష్టం తీవ్రస్థాయిలో జరిగిందని.. ఈ పంట నష్టాన్ని వ్యవసాయ అధికారులతో అంచనా వేయించి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే విధంగా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కృషి చేయాలని కోరారు.

## హాస్టల్ వార్డెన్ పై చర్యలేవీ?

**-నేను సీనియర్ వార్డెన్ ను....!!**
**-నేను చెప్పిందే.... వేదం.**
**-డ్యూటీ కి రాను...!?**
**-ఉన్నత అధికారుల చర్యలు ఉండేనా??**






**తరంగాలు, ఖమ్మం.**
నేను సీనియర్ వార్డెన్ను. డ్యూటీ కి రాను. నా ఇష్టమైతే వస్తా, లేకపోతే లేదు. నన్ను అడిగేది ఎవరు???... అనే రీతిలో ఉంది. ఖమ్మం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహం 'బి' లో పనిచేస్తున్న హాస్టల్ వార్డెన్ తీరిది. నెల నెల ప్రభుత్వ జీతం అదే వస్తుంది. నాకేంటి దర్జాగా ఉన్నట్లుగా... ఉంది ఆమె తీరు. ఖమ్మం జిల్లా గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలురు వసతి గృహం బి లో పనిచేస్తున్న వార్డెన్ విధులకు దుమ్మా కొట్టిన విషయం తెలిసిన గాని, ఉన్నత అధికారులు, డివిజన్ అధికారులు వార్డెన్ను కాపాడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రెండు రోజుల నుంచి విధులకు దుమ్మా కొట్టిన విషయం ఉన్నత అధికారులు తెలిసిన గాని, వార్డెన్ ను కాపాడ్డానికి శతవిధాల ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఇకనైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అప్రమత్తం గా పనిచేయాలి

**-ఎమ్మెల్యే కేపీ వివేకానంద..**



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిళ్లు కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి లతో వివిధ విభాగాల అధికారులతో కలిపి గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలోని కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షపు నీటి ప్రభావాన్ని తగ్గించాలన్నారు. అదేవిధంగా ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియాల బారిన పడకుండా దోమల నివారణకై కాలనీలలో స్ప్రే చేయించాలి, అదేవిధంగా నీరు నిల్వ ఉండకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డిఈ రూపాదేవి, ఏఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, మల్లారెడ్డి, రవీందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి. స్కూల్ విద్యార్థుల విజయం..



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడలోని కె.వి. స్కూల్ విద్యార్థులు, ఎన్ఎస్పి కాంప్లెక్స్, రాజీవ్ గాంధీ గ్రౌండ్ వద్ద డి.ఎస్.ఏ. బాక్సింగ్ కోచ్ ఈ. రవీందర్ గౌడ్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారు. 2024 జులై 11న గోల్కొండలో నిర్వహించిన కె.వి. స్టేట్ టోర్నమెంట్‌లో ఐదుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. అండర్ 14 మరియు అండర్ 17 కేటగిరీలలో ఇద్దరు బాలికలు మరియు ముగ్గురు బాలురు పతకాలు సాధించారు.
ఈ విజయంతో,ఈ విద్యార్థులు సెప్టెంబర్ 5 నుండి 8 వరకు నిర్వహించనున్న నేషనల్స్‌లో పాల్గొననున్నారు. ఈ విజేతలు:
1. ఎస్.కె. ఫరియహ్
2. బి. యోగిత
3. చి. విష్ణు
4. ఎస్.కె. సుఫియన్
5. ఎస్.కె. రంజన్
వీరిని కె.వి. స్కూల్ ఛైర్మన్ శ్రీనివాస్ రావు అభినందించారు. అలాగే, మరిన్ని విజయాలను సాధించి, పాఠశాలలో కూడా మంచి ఫలితాలను సాధించాలని వారు సూచించారు. కోచ్ ఈ. రవీందర్ గౌడ్ ని కూడా అభినందిస్తూ, మరి కొంతమంది విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

# బీసీ కులగణన, రిజర్వేషన్ల పెంపు కోసం నిరసన

**-నల్లగొండ కలెక్టరేట్ ముట్టడి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో మరియు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి విధంగా వెంటనే సమగ్ర బీసీ ల కులగనన చేపట్టాలని బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ కులగన చేపట్టి బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వారి మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు అదేవిధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్ కూడా కేటాయించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా కానీ ఇప్పటి వరకు కుల గణన గురించి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపట్టలేదు రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిన చొ ప్రభుత్వం బీసీల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కావున తెలంగాణ ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన ప్రారంభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జాతి జన గణ న లో బీసీ కులగలను చేపట్టాల అని బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు కోశాధికారి నల్ల సోమన్న సీనియర్ ఉపాధ్యక్షులు కేశ బోయిన శంకర్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు కాశయ్య గౌడ్ పసుపులేటి సీతారాములు కోటప్ప యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సొల్లేటి రమేష్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మధు యాదవ్ కార్యదర్శి జె ఆదినారాయణ శంకర్ గౌడ్ మల్లికార్జున్ గౌడ్ చాగంటి రాములు మహిళా బీసీ నాయకు రాళ్లు అమ్మ రోజు గీత బంటు కవిత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**తరంగాలు/పర్వతగిరి:**
సోమవారం రోజు పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోని జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఉత్సవాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాజశేఖర్ కి దక్కిందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ, 108, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, మండలానికి మోడల్ స్కూల్, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు స్కాలర్షిప్ల , ఫీజు రీఎంబర్స్మెంట్,భారీ ప్రాజెక్టులు,చేసి రైతులకు ప్రజలను ఆదుకునే కాంగ్రెస్ పార్టీ అని రాజశేఖర్ రెడ్డి నిరూపించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు ఏ విదంగా అందించాలో అధికారులతో చర్చించి ప్రత్యేక శ్రద్ధ వహించి అరులైన వారికి పథకాలు అందే విధంగా కృషి చేశారు. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో



అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని జిల్లాన్ని మండల గ్రామస్థాయి మొదలుకొని అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన అన్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, సునీల్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొట్ల మహేంద్ర, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు,జడ్పీ కో ఆప్షన్ మాజీఎండి సర్వర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,మండల మైనారిటీ షేక్ సుల్తానా, మహమ్మద్ అలీ, దారం పూర్ణచందర్, చనవల నరసయ్య,బూత్ కన్వీనర్ పోకల శంకర్, భాస్కర్ నాయక్,చింతపట్ల అజయ్ రావు,మంద రవి, బిల్ నాయక్,చౌద రాగవులు, చల్ల వెంకన్న,నాగయ్య, యూత్ లీడర్స్,వంగ సాయికృష్ణ,క్రాంతి,సుధాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు,

## రెషన్ కార్డు లేని కుటుంబ నిర్ధారణను పరిశీలించిన ఏడీఏ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటీకల్ గ్రామంలో సోమవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీలో బాగంగా రెషన్ కార్డులు కలిగి ఉన్న రైతులు రుణమాఫీ కాగా రెషన్ కార్డు లేని రైతులకు రుణమాఫీ చేయాడానికి ప్రభుత్వం రైతు కుటుంబాలను నిర్ధారించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు ఏడీఏ పద్మావతి. రుణమాఫీ చేయడానికి రైతుల కుటుంబాలను నిర్ధారణ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారినీ అరుణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మకూరు క్లస్టర్ సిహెచ్ మనీషా, పల్లెర్ల క్లస్టర్ సరిత, పల్లెపహాడు క్లస్టర్ శ్రీకర్, కూరెళ్ళ క్లస్టర్ క్రాంతి కుమార్, ఖప్రాయపల్లి క్లస్టర్ సౌమ్య రైతులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కి ఘననివాళి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి . ఈ సందర్భంగా వారు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వారు చేపట్టిన రైతు రుణమాఫీ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే 108,ఆరోగ్య శ్రీ, నిరు పేద విద్యార్యుల ఉన్నత చదువుల కోసం ఫీజ్ రి ఎంబర్స్మెంట్ , రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశపెట్టిన గొప్ప మనసున్న మారాజు దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్, నాగం లక్ష్మా రెడ్డి, జన్నాయికోడే యుగేందర్,దొంతరబోయిన భాస్కర్,ఎం డి కరీం,ఎలగందుల శ్రీను, బొంత అంజయ్య, కోరే మల్లేశం, జెట్ట శ్రీశైలం, కొండపల్లి ముత్యాలు,బండ శ్రీను , చిత్తర్ల అనిల్, తొండల అనిల్, గడ్డం హరీష్, పంజాల వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన చెక్ డ్యాం కు పూజలు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామ బిక్కెరు వాగులో ఇటీవల నూతనంగా నిర్మించిన చెక్ డ్యాం నీటితో నిండి అలుగు పోస్తుండడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగమ్మ తల్లికి పూలు పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య స్థానిక ప్రజలు రైతుల అవసరాన్ని గుర్తించి 4 కోట్ల 61 లక్షల రూపాయల నాబార్డ్ నిధులతో సకాలంలో చెక్ డ్యాంను పూర్తి చేయించడం అది నేడు



నీటితో నిండు కుండలా నిండుకొని భూగర్భ జల మట్టాన్ని పెంచడం చాలా ఆనందంగా ఉందని ఇక్కడి స్థానిక రైతులు ప్రజలకు త్రాగు సాగు నీటి కొరత తీర్చేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. స్థానిక రైతులు ప్రజల తరపున ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి డీఈ సునీల్ ప్రసాద్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ఎఈ వెంకటరమణ, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్, నాగం లక్ష్మా రెడ్డి,గుండెగాని అయిలయ్య గౌడ్,పినింటి మోహన్ రెడ్డి, జన్నాయికోడే యుగేందర్, దొంతరబోయిన భాస్కర్,ఎండీ కరీం, ఎలగందుల శ్రీను, మక్తాల హుస్సేన్, బండ నర్సయ్య, బొంత అంజయ్య, కోరే మల్లేశం, కొండపల్లి ముత్యాలు , చిత్తర్ల అనిల్,పంజాల మహేష్, లోడి మహేష్, గడ్డం హరీష్,కోరే మహేష్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి:హనుమకొండ:**
హనుమకొండ,వరంగల్ జిల్లాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర ప్రతిపాదిత అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి సమీక్షించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 9వ తేదీన జిల్లా పర్యటన లో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న కాళోజీ కళా క్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, స్మార్ట్ సిటీ, ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రతిపాదిత వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, ఆక్సిజన్ పార్క్, వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో పాటు కుడా, మున్సిపల్, ఆర్ అండ్ బీ, సాగునీటి



పారుదల, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు.అదేవిధంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో చేపట్టిన, చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , హనుమకొండ,నర్సంపేట ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణవేణి, ఆర్అండ్ బీ ఈఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ మాట్లాడుతూ భారీ వర్ష సమయంలో ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండండి, అత్యవసరమైతేనే బయటకు వెళ్ళండి. వర్షాల వల్ల తడిసిన కరెంటు స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలు తాకకుండా జాగ్రత్తగా ఉండండి. ఇంట్లో విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు,వృద్దులు బయటకు రాకుండా చూసుకోవాలి.రైతులు పొలాల్లో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండండి. ఉదృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లకండి.

## వాసవి క్లబ్ వనిత కుసుమాంబ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో అమావాస్య సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు వాసవి క్లబ్ వనిత మరియు వనిత కుసుమాంబ మిర్యాలగూడ శాఖ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ రాయపూడి భవాని, రీజియన్ 8 రీజియన్ చైర్ పర్సన్ సిల్వర్ స్టార్ కేసీ జీఎఫ్ వీరవెల్లి పద్మావతి, ఐపీసీ కేసీజీఫ్ మిట్టపల్లి భాస్కర్, జోన్ చైర్పర్సన్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ కొప్పురావూరి రమాదేవి , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తిరునగరు పద్మావతి, హాజరయ్యారు. అంతేకాక, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ కొండూరు ఇందిరా, వాసవి క్లబ్ వనిత కుసుమాంబ ప్రెసిడెంట్ కేసిజిఎఫ్ గుండ లక్ష్మి , సెక్రెటరీ కే సి జి ఎఫ్ వీరవెల్లి శ్రీదేవి మరియు సభ్యులు కే సి జి ఎఫ్ జై ని పద్మావతి, కే సి జి ఎఫ్ సోమ రమ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అన్నప్రసాద దాతలుగా పబ్బతి లక్ష్మణ్ వరలక్ష్మి దంపతులు, వారి కుమారుడు సంజయ్, కూతురు శ్రీనిధి, తెడ్ల రాజేశ్వరి, శంకర్ దంపతులు, వీరి కొడుకు కోడలు సుమంత్ సాయి ప్రియ, కూతురు సుప్రజ దాతృత్వం అందించారు. వారికి వాసవి క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

# వరద బాధితులను ఆదుకోవాలి

**-వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**-రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలి**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ తెలంగాణ రాష్ట్రంలో వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో సిపిఎం జిల్లా స్థాయి ప్లీనరీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసాయని వరదలు రావడంతో అనేక గ్రామాలు వేలాది మంది ప్రజలు అల్లాడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 18 మంది చనిపోయారని ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని డిమాండ్ చేశారు వరద ప్రాంతాలలో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల కారణంగా అంటు వ్యాధులు ప్రజలే అవకాశం ఉందని వాటిని నివారించేందుకు ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. వరద బాధితులు కోలుకునేంతవరకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించాలన్నారు. వానకాలం పంట సీజన్ పూర్తి కావస్తుందని ఇప్పటివరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రైతు భరోసా కింద సహాయమందించాలని కోరారు. కౌలు రైతులకు కూడా ఆదుకోవాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు అయ్యేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు బలహీనంగా ఉందని గతంలోని ప్రభుత్వానికి అధికారులకు అనేకసార్లు గుర్తు చేశామని అయినప్పటికీ మరమ్మతులు చేయకపోవడంతో ప్రస్తుత వరదల కారణంగా కాలు కట్టలకు గండ్లు పడనున్నాయన్నారు. ఇప్పటికే నడిగూడెం వద్ద గండి వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిని చెప్పారు కాలువ కట్టలు బలహీనంగా ఉండడం వల్ల ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేశారని తెలిపారు తక్షణమే మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో నీరు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఎస్ ఎల్ బి సి పనులను పూర్తి చేయాలని కాల్వకట్టలో పేరుకుపోయిన కంపచెట్లు వ్యర్థాలను తొలగించి చివరి భూముల వరకు నిరందించే విధంగా ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండలం నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు ఈనెలాఖరులోగా శాఖ, మండల స్థాయిలో మహాసభలు పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున కందాల ప్రమీల, చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి ,సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు వీరే పల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నీటమునిగే ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలి





**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల జిల్లా సిపిఎం పార్టీ డిమాండ్..**



ఖిలా వరంగల్ తరంగాలు

గత మూడు రోజులుగా వరంగల్ నగరంలో విస్తారంగా కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా నీట మునిగిన 35వ డివిజన్ మైసయ్య నగర్ 43 డివిజన్ లక్ష్మీపురం సిపిఎం కాలనీ 32 డివిజన్ మల్లు లక్ష్మీ నగర్ వరద ప్రాంతాలను వరంగల్ జిల్లా సీపీఎం పార్టీ సందర్శించారు. అనంతరం వరద బాధితులతో, కాలనీవాసులతో సిపిఎం బృందం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం బాబు మాట్లాడుతూ.. గుడిసె వాసులందరికీ పట్టాలిచ్చి పక్క గృహాలను నిర్మించాలని వరదల వల్ల నష్టపోయినటువంటి కుటుంబాలకు 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని వారిని సహాయక కేంద్రాలకు తరలించి ఆహారం అందించి దుప్పట్లను పంపిణీ చేయాలని పేదలేసుకున్న గుడిసెల్లో మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కోసం ముందస్తు చర్యలు చేపట్టలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి



కుమార్ సిపిఎం రంగసాయిపేట ఏరియా కమిటీ సభ్యులు ధర్మారం సాంబమూర్తి కిలా వరంగల్ సభ్యులు దుర్గయ్య ఉదయ్ సిపిఎం నాయకులు బాబు,తోట మల్లయ్య, సింగారం ప్రకాష్ తాటిపాముల ఉదయశ్రీ, తాత స్వాతి, దురిశెట్టి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు జేరిపోతుల మాతయ్య (నెంబర్ మాతయ్య ) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు వారం రోజుల క్రితం మృతి చెందాగా దశ దిన కర్మ నిమిత్తం నిరుపేద దళిత కుటుంబానికి కీర్తి శేషులు కామ్రేడ్ ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తాజా మాజీ ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట భాస్కర్,కోట కరుణాకర్,నల్ల రాజు,నల్ల కరుణాకర్,కోట బాల్ నర్సయ్య,కోట ఆంజనేయులు, కోట రామయ్య,మరియు మృతుని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత

**-మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న**





తరంగాలు న్యూస్/ మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పురపాలక సంఘం 24వ వార్డు లో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేనివెంకన్న, మార్నేని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా వార్డు పరిధిలోని చాలా కుటుంబాలు పనికి వెళ్లలేక నిత్యవసర సరుకులు లేక ఇబ్బంది పడుతుండడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ప్రత్యేక చొరవతో ఈరోజు 65 నిరుపేద కుటుంబాలకు బియ్యం మరియు కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు పిట్టల గోపాల్ టిఆర్ఎస్ నాయకులు మార్నేని రఘు, వద్ది నాగయ్య, మంద అర్జున్, గుగ్రాల శీను, చిత్తలూరి సత్యనారాయణ, తుడుం నాగయ్య ,పిట్టల వేణు దొంతర బోయిన మురళి మంద మురళి పంజా సుమన్ పిన్ని పవన్ మంద కృష్ణ దుంప లక్ష్మం గారు వల్లపు మల్లయ్య ఆకుల సందీప్,కదారి అఖిల్ కాలనీలకు చెందిన కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హాస్పిటల్ లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హైదారాబాద్ లో హయత్ నగర్ ( కృష్ణవేణి ) హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గుండాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్ ని సోమవారం రోజు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి





-ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి

**తరంగాలు ప్రతినిధి:హనుమకొండ:**
ఈ నెల 9వ తేదీన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అన్నారు.సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,



హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తిచేయాలన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు.వీరి వెంట పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## గీత కార్పొరేషన్ చైర్మన్ ను నియమించాలి

-మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/నర్సంపేట:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ కు చైర్మన్ ను వెంటనే నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు సేఫ్టీ మోకులు (కాటమయ్య రక్షణ కవచాలు )పంపిణీ చేయడం హర్షనీయమని, అదే విదంగా ప్రతి గీత కార్మికునికి అందించాలన్నారు. తాటి, ఈత వనాలను పెంచడానికి ప్రభుత్వం భూమిని కేటాయించి ప్రోత్సహించాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనం గ్రామంలో 2023 జులై 29 న అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం 7 కోట్ల నిధులతో నీరా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పిందని ఆయన పేర్కొన్నారు. పనులు పూర్తయి ఏడాది గడుస్తున్నా ప్రారంబానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని సర్వాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్ము గుట్ట ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఇప్పటికైనా గౌడ కులస్తులు రాజకీయాలకు అతీతంగా ఐకమత్యంతో పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సొల్టీ సారయ్య గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టరేట్



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు, సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ( యు.ఎస్.ఏ) చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ( యూఎస్ఏ) విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషకులు దాదాపు 3 సంవత్సరాలు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు.హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్,ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు వైఎస్ఆర్

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉండి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి వారు భౌతికంగా మనకు దూరంగా ఉన్నా ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ చిరస్మరణీయుడిగా నిలిచారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చేసిన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీంబర్స్మెంట్, ఇలా ఎన్నో పథకాలతో, బడి ఈడు పిల్లల నుండి పండు ముసలివారి వరకు సంక్షేమ సారధిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, మండల,పట్టణ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,సురేష్,రాష్ట్ర నాయకులు ఎండి చోటే,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్,ఎండి అక్బర్,కొండేటి భాస్కర్,పులి శ్రీనివాస్ గౌడ్,మైదం బుచ్చిమల్లు,చీటూరి రాజు, మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ టౌన్, జిల్లా,మండల, గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం.



**తరంగాలు/తొర్రూరు :**
తొర్రురు మండలం వెంకటాపురం గ్రామంలో చేపల వేటకు వెళ్లి గుండాల చిన్న నర్సయ్య బారి వర్షాల నేపత్యంలో వరద ఉధృతిలో రెండు రోజుల క్రితం కొట్టుకుపోయి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సి రెడ్డి నర్సయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ బారీ వర్షాల నేపథ్యంలో ఎవరు బయటకు రావద్దు అని,నియోజకవర్గ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ మీ గ్రామాలలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే వెంట పార్టీ సీనియర్ నాయకులు,మండల నాయకులు,యూత్ నాయకులు,గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ.

**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ కరీమాబాద్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని,ఖిలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని సందర్శించి పలు సూచనలు చేశారు.ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నందున కరీమాబాద్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పునరావాసితులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి మందులను పంపిణీ చేశారు.అదేవిధంగా ఖిలా వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వ్యాధిగ్రస్తుని ఆరోగ్యం పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటింటి జ్వర సర్వే చేపట్టి మందులు పంపిణీ చేయాలని,సీజనల్ వ్యాధుల పట్ల





ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.అదేవిధంగా మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ మరియు పైరిత్రం స్ప్రే ను పరిశీలించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, సాయంత్రం ఫాగింగ్ చేయించాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు భుజించకుండా పరిశుభ్రమైన వేడి ఆహారాన్ని తీసుకోవాలని,కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ తోట మెడికల్ ఆఫీసర్ అనిత,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఇన్చార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ విజయేంద్ర కుమార్, సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న

-రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి





**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
కొత్తకొండ వీరభద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వీరభద్ర నక్షత్ర మాల విరమణ చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంగా తో పాటు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పొంచి ఉన్న ప్రమాదం

**-ఆదమరిచారో అనంత లోకాలకె**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో గుంతల మయంగా ఉన్న రోడ్లును పట్టించుకోని అధికారులు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్డుపై నీళ్లు నిలవగా గుంటలు ఎక్కువగా ఉండటం వల్ల నీళ్లల్లో ఆ గుంతలు కనపడక పలువురు వాహనదారులు కిందపడి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. అది గమనించిన మోత్కూర్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఎండీ గలిఫ్ స్థానికులు గుంతలో కర్ర పెట్టి బైకులను బస్సులను డైవర్షన్ చేస్తున్న కనీసం అధికారులకు కనపడకపోవడం గమనహర్హం.

# శ్రీవారిని దర్శించుకున్న మార్నెనీ దంపతులు



**తెలంగాణ ప్రతినిధి/వరంగల్ :** కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు మధుమతి దంపతులు దర్శించుకున్నారు.

# సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలి..

**-ఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన..**
**-బీసీ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తరంగాలు ప్రతినిధి/నర్సంపేట:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల నాయకులతో కలిసి నర్సంపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42శాతం శాతం బీసీలకు పెంచాలని వినతి పత్రాన్ని ఏఓ శ్రీనివాస్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లు అత్యధిక జనాభా ఉన్నా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన బీసీ లను గుర్తించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కలు తేల్చాలని మేము ఎంతో ఉన్నామో మా లెక్కలు లెక్కించాలని రెవెన్యూ డివిజన్ కార్యాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. జనాభా దామాషా ప్రకారం కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 2023 ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని అన్నారు.జనవరిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఢిల్లీలో రాహుల్ గాంధీని కలవడం జరిగిందని అదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన తర్వాత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీ బిల్లు పెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసి జీవో నెంబర్ 26ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ 150 కోట్ల బడ్జెట్ ను కూడా కేటాయించిందని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారమే బీసీలకు స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డ్యాగల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్ చారి, బండారి సుమంత్, గోపగాని శోభన్ బాబు దూపటి సుమన్ బీసీ నాయకులు ఆబోతు రాజు యాదవ్, మచ్చిక రాజు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి ఓడపెల్లి రమేష్, కొమ్మ శ్రీకాంత్, గాండ్ల శ్రీనివాస్, మర్రి క్రాంతి కుమార్, కొలిపాక సుధాకర్, మదూరి సుభాష్ గౌడ్, బేతి భాస్కర్, శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎం ఆసుపత్రిని సందర్శించిన





**-ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి వరంగల్ లోని ప్రభుత్వ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్, తదితర విభాగాలను పరిశీలించిన అనంతరం ఆయన వంట గదిని పరిశీలించి, ప్రతిరోజు ఎంతమందికి భోజనం తయారీ, రోగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఆహారం గురించి డైటీషియన్ అడిగి తెలుసుకున్నారు.ఎంజీఎం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం, నిర్వహిస్తున్న శస్త్ర చికిత్సల గురించి సీఎం స్పెషల్ సెక్రెటరీ అడగగా,



జనరల్, ఈఎన్టీ , ప్లాస్టిక్ సర్జరీలు, పాలిగ్రామ్, నీ, హిప్ రీప్లేస్మెంట్, యాంజియోగ్రామ్, పిటిసి, యూరాలజీ, కిడ్నీ కు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతున్నదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళి వివరించారు. ఆసుపత్రిలో రాత్రివేళ నైట్ డ్యూటీ చేసే మహిళా డాక్టర్లకు కల్పించిన వసతి గదులను ఆయన పరిశీలించి, వారి రక్షణ కొరకు మహిళా సెక్యూరిటీ గార్డులతోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇటీవలే ఆసుపత్రికి ఇరువైపులా మొత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. శిథిలావస్థలో ఉన్న స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని అజిత్ రెడ్డి పరిశీలించి నర్సింగ్ విద్యార్థులకు కల్పించిన వసతి గురించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థులకు నగరంలోని గృహ నిర్మాణ శాఖ వారి రామ్ కి అపార్ట్మెంట్స్ లో వసతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓలు మురళి, శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి...

**-పల్లె దావఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం సురేష్..**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఎస్సీ కాలనీలో 2వ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.పల్లె దావఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం సురేష్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని,వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వకుండా, పిచ్చిమొక్కలు పెరగకుండా చూసుకోవాలని, కాచి వడగట్టిన గోరువెచ్చని నీటిని తాగడం, ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కాలనీవాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామారవు,ఏఎన్ఎంలు సరోజ,అపరంజి,ఆశ వర్కర్లు శోభ, కోమలత తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని సోమవారం ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి,తెలంగాణ డిగ్రీ పీజీ కాలేజీ యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి,అమ్మ న్యూస్ సీఈవో కంది రామచంద్రారెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ దేవరపల్లి నాగిరెడ్డి, కేజీ టు పీజీ జేఏసీ కన్వీనర్ తిప్పారెడ్డి విజయభాస్కర్ రెడ్డి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రస్తుతం భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు తెలిపారు. వారి వెంట యాదగిరిగుట్ట ఎస్ఎల్ఎన్ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ ఉన్నారు.

# ఆమరణ దీక్షకు మద్దతు తెలిపిన

**-ఎన్.ఎచ్.ఎం. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నూరా సంపత్ కుమార్ ,బి.ఎల్.ఎఫ్ వరంగల్ ఇన్చార్జ్ ఐతం నగేష్, బీసీ నాయకుడు ఆడపు నగేష్...**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్:** బి.సి నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే బి.సి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై గత 9 రోజుల నుండి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కొనసాగిస్తున్న దీక్షకు ఎన్.ఎచ్.ఎం. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నూరా సంపత్ కుమార్ ,బి.ఎల్.ఎఫ్ వరంగల్ ఇన్చార్జ్ ఐతం నగేష్, బీసీ నాయకుడు ఆడపు నగేష్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని 42శాతం బి.సి రిజర్వేషన్ అమలు న్యాయమైన డిమాండ్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వెంటనే 42శాతం బి. సి రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేయాలని డిమాండ్ చేశారు.చాపర్తి కుమార్ ఆరోగ్యం క్షీణించి ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.